ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్లు ఆరు లక్షలు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 9 : ఎల్బీనగర్ నియోజకవర్గం తాజా ఓటర్ల జాబితాను అధికారులు వెల్లడించారు. తాజా ఓటర్ల నమోదు ప్రకారం ఎల్బీనగర్ నియోజకవర్గం మొత్తం ఓటర్లు 6,00,450 నమోదయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎల్బీనగర్ నియోజకవర్గ ఓటరు 5,93,712 మంది ఓటర్లు ఉండగా తాజాగా ఆరు లక్షలు దాటింది. తాజా ఓటర్ల జాబితా ప్రకారం మొత్తం పురుష ఓటర్లు 3,12,163, మహిళా ఓటర్లు 2,88,153, ఇతర ఓటర్లు 134, సర్వీస్ ఓటర్లు 50 మంది కాగా, పీడబ్ల్యూడీ ఎలక్టర్స్ 6763 మందితో కలిపి మొత్తం ఓటర్లు 6,00,450 మంది ఉన్నట్లుగా ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. అదేవిధంగా సీనియర్ సిటిజన్స్ ఓటర్లు 8948, యువ ఓటర్లు 10,673 ఉన్నారు.

'ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి'

ఆర్కేపురం, ఫిబ్రవరి 9 : ముదిరాజుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 10 వేల కోట్లను కేటాయించాలని ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి గోనెల కుమారస్వామి ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్కేపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజులు బీసీ రిజర్వేషన్లలో జరిగిన అన్యాయం కారణంగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 14 ఏండ్ల నుంచి తమ న్యాయమైన హక్కు కోసం పోరాడుతున్న తమను 2022లో మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ అంశాల్లో ముదిరాజులను బీసీ-ఏ జాబితాలో మార్చే అంశాన్ని కూడా ప్రకటించారని గుర్తుకు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నాలాలను పూడ్చేస్తున్నారు..

- వరద నీరు పోకుండా అడ్డంగా నిర్మాణాలు
- చెరువు కట్టలను ధ్వంసం చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు
- మొద్దు నిద్రలో అధికారులు

తాళ్ల చెరువు కట్ట నుంచి వచ్చే పాత నాలాలను పూడ్చి వేస్తున్న దృశ్యం

బడంగ్‌పేట, ఫిబ్రవరి 9 : తూము నుంచి వరద నీరు పోవడానికి గతంలో నాలాలను ఏర్పాటు చేశారు. కాగా కొందరు నాలాల ఆనవాళ్లు లేకుండా మట్టి పోసి పూడ్చేస్తున్నారు. తాళ్ల చెరువు నుంచి వచ్చే వరద నీరు పోవడానికి ఏర్పాటు చేసిన నాలాలను ధ్వంసం చేస్తున్నారు. కట్టలను తొలిసి నిర్మాణాలు చేస్తున్నా అధికారులు పట్టించు కోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాళ్ల చెరువు కట్టను తొలిసి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేస్తున్నా ఎవరు పట్టించు కోవడం లేదని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు రవినాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. మీర్‌పేట మున్సిపల్ కమిషనర్‌కు, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నాలాలకు అడ్డంగా నిర్మాణాలు, చెరువు కట్టలను ధ్వంసం చేస్తున్నట్లు పలువురు తెలుపుతున్నారు. 33 ఎకరాల తాళ్ల చెరువు పూర్తిగా కనుమరుగై పోగా ఉన్న తూములను, నాలాలను సైతం వదలడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని కమిషనర్ నుంచి కలెక్టర్ల వరకు ఫిర్యాదు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని కార్పొరేటర్లు వాపోతున్నారు. ఇప్పటి వరకు ఎక్కడ కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని మండి పడుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామని కొంతమంది కార్పొరేటర్లు చెబుతున్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నాకేమీ తెలియదు..

చెరువులు, నాలాలు, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు నా దృష్టికి రాలేదు. ఎవరు ఫిర్యాదు చేయలేదు. అక్రమ నిర్మాణాలు ఎక్కడ చేపడుతున్నారో నాకు తెలియదు. నాకు చాలా పనులు ఉన్నాయి. వాటిని చూసుకుండా ఉండలేను కదా. నాలాలు ఎక్కడున్నాయి... కబ్జా ఎక్కడ అవుతున్నాయి.. సరే మా సిబ్బందికి చెబుతాను. కమిషనర్‌కు వినతి పత్రాలు ఇస్తున్న సంగతి నాకు తెలియదు. కమిషనర్ నా దృష్టికి తీసుకురాలేదు.

- దేవానంద్,టౌన్ ప్లానింగ్ అధికారి

ఆటో కార్మికులకు ఎమ్మెల్యేల మద్దతు

తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆటో కార్మికులు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మద్దతుగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్లకార్డులను పట్టుకుని నిరసన తెలిపారు. ఆటోల్లో ఎమ్మెల్యేలు ప్రయాణించి వారికి మద్దతుగా నిలిచారు.

– ఎల్బీనగర్, ఫిబ్రవరి 9

కందుకూరు మండలాభివృద్ధికి కృషి చేస్తా

- మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు.ఫిబ్రవరి 9 : కందుకూరు మండల అభివృద్ధికి నిధులు కేటాయించడాకి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంపీపీ మంద జ్యోతి పాండు, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి ఆయనను కలిసి ఎన్ఆర్ఈజీ పథకం నుంచి మండలానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రూ. కోటి 60 లక్షలు మంజూరు చేస్తే అభివృద్ధి పనులు చేయడానికి అనుమతులు లభించలేదన్నారు. అందు కోసం ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని వారు కోరడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి అనుమతులను ఇప్పించారు. అదే విధంగా మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువస్తానని తెలిపారు. అదే విధంగా గత ప్రభుత్వంలో మంజూరైన మెడికల్ కళాశాలతో పాటు 400 పడకల ఆసుపత్రి రద్దు కాదని ఆయన తెలిపారు. రద్దు అయినట్లు వస్తున్న వదంతులను నమ్మవద్దని ఆయన కోరారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. త్వరలో ఆయన చేతుల మీదుగా పనులను ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటరు ఎండీ అజ్జల్ భేగ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే..

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 9: బీఆర్ఎస్‌లో సముచిత స్థానం కల్పించి... కార్పొరేటర్... డిప్యూటీ మేయర్‌గా బాబా ఫసీయుద్దీన్ కు అవకాశం కల్పించిన గొప్ప నేత కేసీఆర్ అని మలక్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లాయక్ అలీ అన్నారు. బాబా ఫసీయుద్దీన్ పార్టీకి రాజీనామా చేయడం ఆయన ఇష్టమని, బూటకపు మాటలు మాట్లాడటం.. దుష్ప్రచారం చేయడం సబబు కాదని మండిపడ్డారు. రాజీనామా లేఖలో బాబా ఫసీయుద్దీన్ అన్ని అసత్య వ్యాఖ్యలు చేశారని దుయ్యబట్టారు. పదేళ్లలో సీఎం కేసీఆర్‌ను 38సార్లు, మాజీ మంత్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను 69సార్లు కలిశారన్నారు. పార్టీ సముచిత స్థానం కల్పించిన విధేయతగా వ్యవహరించకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైందని కాదన్నారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ఉందన్నారు. పాతబస్తీ నేతలంతా అధికార పార్టీ దురహంకారానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాలని అన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

సాయినాథ్ దేవాలయ నిర్మాణానికి నగదు అందజేస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

ఆర్కేపురం, ఫిబ్రవరి 9 : ఆలయాల అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు సామాజిక సేవా వేత్త చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సాయినాథ్ దేవాలయ నిర్మాణానికి చిలుక ఉపేందర్‌రెడ్డి శుక్రవారం రూ. 25 వేలు కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలని సూచించారు. దేవాలయాల అభివృద్ధికి తనకు తోచిన సహాయ సహకారాలు అందిస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, హర్షవర్ధన్‌రెడ్డి, రవీందర్‌సింగ్, నైనల విజయ్, కృష్ణారావు, రేపల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

నాయీబ్రాహ్మణులకు గోడ గడియారాలను పంపిణీ చేసిన యునైటెడ్ పూలే ఫ్రంట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేశ్

ఎల్బీనగర్, ఫిబ్రవరి 9 : ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ఈ నెల 12న ఇందిరాపార్కు వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దూగుంట్ల నరేశ్ పిలుపునిచ్చారు. యునైటెడ్ పూలే ఫ్రంట్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాగోలు డివిజన్‌లోని నాయీబ్రాహ్మణుల సెలూన్‌లకు గోడ గడియారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దూగుంట్ల నరేశ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వరకు అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, బీసీలకు రూ. 20 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు , యునైటెడ్ పూలే ఫ్రంట్ కోకన్వీనర్ రాచమల్ల బాలకృష్ణ, నాగోలు డివిజన్ అధ్యక్షుడు చందు, ప్రధాన కార్యదర్శి ఉదయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు జయసింహ, నాయకులు ప్రభాకర్, నరేశ్, బాలకృష్ణ, ధన్‌రాజు, జంగయ్య, రాజు, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడు కృష్ణ

కందుకూరు. ఫిబ్రవరి 9 : మండల పరిధిలోని బాచుపల్లి గ్రామం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెవులపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులుగా రాఘవేందర్, హరీశ్‌గౌడ్,బూత్ అధ్యక్షుడిగా యుగేంధర్‌రెడ్డి, కత్తుల రాజశేఖర్, శ్రీశైలం, నవీన్‌గౌడ్, విజయ్‌కుమార్, రాములు, శంకరయ్య, సుధాకర్, మల్లేశ్, అంజయ్య, గణేశ్‌గౌడ్, కృష్ణ, సలహాదారులుగా కప్పాటి పాండురంగారెడ్డి, సుదర్శనాచారి, విజయ్‌కుమార్ తదితరులు ఎంపికయ్యారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

సౌత్‌జోన్ కమిషనర్ వెంకన్నకు వినతిపత్రం అందిస్తున్న జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్‌యాదవ్

సైదాబాద్, ఫిబ్రవరి 9 : సైదాబాద్‌లోని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయం పక్కన నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై, హనుమాన్ దేవాలయంపై నుంచి ఏర్పాటు చేస్తున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలను నిలిపివేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సౌత్, ఈస్ట్‌జోన్ డీసీపీ జానకి, జీహెచ్ఎంసీ సౌత్‌జోన్ జోనల్ కమిషనర్ వెంకన్నకు శుక్రవారం జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన హనుమాన్ దేవాలయంపై భాగంలో స్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేయటం ద్వారా భక్తుల మనోభావాలు దెబ్బ తింటున్నాయని, అందుకోసం బ్రిడ్జి నిర్మాణ అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా డీసీపీ కార్యాలయం పక్కనే నిర్మిస్తున్న భవన యజమానిపై పీడీ యాక్టు నమోదు చేసి, అతడిని అరెస్ట్‌చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు.

పార్కు పక్కన చెత్త వేయొద్దు..

హుడా కాంప్లెక్స్ పార్కు పక్కన వేస్తున్న చెత్తను కార్పొరేటర్‌కు చూపిస్తున్న కాలనీవాసులు

ఆర్కేపురం, ఫిబ్రవరి 9 : డివిజన్‌లోని పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ అన్నారు. శుక్రవారం కార్పొరేటర్ హెచ్ఎండీఏ ప్లాంటేషన్ సూపర్‌వైజర్ అనంతకుమార్‌తో కలిసి హుడా కాంప్లెక్స్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా పార్కులో పచ్చదనం లేకపోవడంతోపాటు అపరిశుభ్రంగా ఉంటుందని, అదే విధంగా పార్కు పక్కన చెత్త వేస్తున్నారని కాలనీవాసులు కార్పొరేటర్‌కు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్కు పక్కన చెత్తవేయకుండా చూడాలని, పార్కులో సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలో ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మహాకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు

అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 9 : నాగోలులోని శ్రీ మహాకాళి దేవాలయ ప్రాంగణంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ మహాకాళి దేవాలయ కమిటీ చైర్మన్ బద్దం మహేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కందికంటి కన్నా గౌడ్, కోశాధికారి నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రావుల రాజు గౌడ్, సంయుక్త కార్యదర్శి చెరుకు గణేశ్‌గౌడ్, గ్రామ పెద్దలు, నాయకులు ధనుంజయ్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, గోల్కొండ మైసయ్య, నాగోలు సుధాకర్‌చారి, అనంతుల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్ ఆజాద్, రామకృష్ణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, కుమార్‌గౌడ్,జగదీశ్, ఉమామహేశ్వర్, స్మికందర్, సంతోష్‌గౌడ్, బాబు, జగన్, ఎట్టేశ్‌గౌడ్, భరత్‌గౌడ్, సాయి, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చెట్లు నరికివేత.. యజమానికి జరిమానా

అపార్ట్‌మెంట్ వద్ద చెట్లను నరికివేసిన దృశ్యం

సైదాబాద్, ఫిబ్రవరి 9 : ప్రభుత్వం మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచడానికి ఎంతోగాను కృషి చేస్తుండగా, మరోవైపు కాలనీలలో తమ ఇండ్లకు అడ్డంగా ఉన్నాయని పచ్చని చెట్లను నరికివేస్తున్నారు. సైదాబాద్ డివిజన్ పరిధిలో హౌజింగ్ బోర్డు కాలనీలో నిర్మాణంలో ఉన్న ఓ అపార్టుమెంట్ యజమాని తన ఇంటి పుట్‌పాత్‌పై ఉన్న మూడు చెట్లను కొట్టివేయించాడు. దీంతో పచ్చని చెట్లను ఎలా కొట్టివేస్తారంటూ అతడిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ విషయాన్ని కాలనీవాసులు, పర్యావరణ ప్రేమికులు జీహెచ్ఎంసీ, హార్టికల్చర్ అధికారుల దృష్టికి తీసువెళ్లగా, అర్బన్ ఫారెస్ట్ విభాగం అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించటంతో అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొట్టివేసిన మూడు చెట్లను జీహెచ్ఎంసీ మలక్‌పేట సర్కిల్ ఆటవీశాఖ అధికారి వహీద్ పరిశీలించి ఇంటి యజమానికి రూ. 63 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

అన్నదానం

చంపాపేట, ఫిబ్రవరి9: చంపాపేట ఎర్రపోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయ సమీపంలో ప్రతి అమావాస్య రోజు శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న అన్నదాన వితరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 300 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు భగవాన్‌జీ , ట్రస్ట్ సభ్యులు రవి ముదిరాజ్, సుశీల్ కుమార్, సంతోశ్ లడ్డా, ప్రవాణ్, వెంకటేశ్, రాజు, దుర్గేందర్ కొండల్, షానవాజ్, సంజీవ్, రాజేశ్, అండేకార్ వెంకటేశ్, మనోహర్, శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాకర్స్ అండ్ మూవర్స్ వాహనాలకు అనుమతివ్వాలి

అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద ఆందోళన చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 9: ప్యాకర్స్ అండ్ మూవర్స్ వర్క్ చేస్తున్న డీసీఎంలను నోఎంట్రీ సమయంలోను నగరంలోకి అనుమతి ఇవ్వాలని అసోసియేషన్ అధ్యక్షుడు తాండూరి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కమ్మల సైదులు కోరారు. శుక్రవారం ఎల్బీనగర్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాకర్స్ అండ్ మూవర్స్‌కు చెందిన డీసీఎం వాహనాలను గతంలో ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు అనుమతి ఇచ్చేవారని.. ఏదైనా అత్యవసరం సమయంలో 11 గంటల అనంతరం నగరంలోకి వెళ్తే రూ. 500 జరిమానా విధించేవారని తెలిపారు. కొత్తగా ఇప్పుడు వచ్చిన నిబంధనల వలన నో ఎంట్రీ సమయంలో నగరంలోని వెళ్లే తమ వాహనాలను సీజ్ చేసి ఆర్టీఓకు అప్పగిస్తున్నారని తెలిపారు. సీజ్ అయిన వాహనాలను విడిపించుకునేందుకు రోజుల తరబడి ఆర్టీఓ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. రోజుల తరబడి ఆర్టీఓ కార్యాలయాల్లో తమ వాహనాలు ఉండటం వలన తీవ్రంగా నష్ట పోతున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే కలుగజేసుకుని కొత్త నిబంధలను తొలగించడంతో పాటు నోఎంట్రీ సమయంలోను తమ వాహనాలకు నగరంలో తిరిగే విధంగా అనుమతి ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు లింగారెడ్డి, అంజయ్య, మట్టిపల్లి మల్లేశ్, బత్తుల వెంకటరెడ్డి, గడ్డం లింగస్వామి, ఇట్టపోయిన నర్సింహ, నర్సిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో అస్తవ్యస్తంగా పార్కింగ్

రోడ్డుపైనే పార్కింగ్ చేసిన వాహనాలు

కందుకూరు, ఫిబ్రవరి 9 : కందుకూరు వాసులకు పార్కింగ్ సమస్యలు రోజురోజుకు అధికమవుతున్నాయి. వాహనాలను నిలిపేందుకు స్థలాభావం నెలకొనడంతో వాహనదారులు రోడ్డుకిరువైపులా అస్తవ్యస్తంగా వాహనాలను నిలుపాల్సి వస్తుంది. దీంతో రహదారిపై భారీ వాహనాలు నిలిచిపోవడంతో తరుచూ ట్రాఫిక్ జామ్ అవుతున్నది. ముందస్తు ప్రణాళికలు లేకుండా రహదారికిరువైపులా తమ ఇష్టానుసారంగా భవనాలను నిర్మించడమే కాకుండా పార్కింగ్ స్థలానికి కేటాయించక భవనాల యాజమానులు వహించిన నిర్లక్ష్యం వల్ల ఈ సమస్యను మరింత జటిలం చేసిందనే వాదనలు ఉన్నాయి. రోడ్డుపైనే అడ్డదిడ్డంగా వాహనాలను ఏర్పాటు చేస్తున్నారు. బస్టాప్‌లో స్థలం లేకపోవడంతో ట్రాఫిక్ అంతరాయానికి దారితీస్తున్నది.రోజురోజుకు వాహనాలు ఎక్కువవుతుండటం, ఎక్కడపడితే అక్కడ అడ్డదిడ్డంగా నిలిపివేస్తున్నారు. శ్రీశైలం-హైదరాబాద్ నుంచి వచ్చే బస్సులతో పాటు వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. ఆటోలు, పార్కింగ్ స్థలాలు లేక రోడ్డుపైనే ఉంచుతున్నారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించి వెంటనే రోడ్డుపైన వాహనాలను ఉంచకుండా పార్కింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వ్యసనాలకు బానిసై.. స్నాచర్లుగా మారి

కేసు వివరాలను వెల్లడిస్తున్న వనస్థలిపురం సీఐ రవికుమార్, డీఐ వెంకట్

వనస్థలిపురం, ఫిబ్రవరి 9 : ముగ్గురు స్నేహితులు ఎంతో కొంత చదువుకున్నారు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారు. ఈ లోగా మద్యం లాంటి చెడు వ్యసనాలకు బానిసయ్యారు. అందుకోసం చైన్ స్నాచర్లుగా మారి పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. కేసు వివరాలను వనస్థలిపురం సీఐ రవికుమార్, డీఐ వెంకట్ శుక్రవారం రాత్రి వెల్లడించారు. వరంగల్ జిల్లా గ్రామిళ్లపల్లికి చెందిన తిరుపతి హర్ష, హన్మకొండ జిల్లా భీమారం గ్రామానికి చెందిన పులిచేరు మహేశ్, మహబూబాద్ జిల్లా వడ్డే కొత్తపల్లికి చెందిన మహ్మద్ మస్తాన్‌లు స్నేహితులు. హర్ష, మస్తాన్‌లు ఫుడ్ డెలివరీ బాయ్‌లుగా పనిచేస్తుండగా మహేశ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరు మద్యానికి బానిసై అప్పులు చేశారు. డబ్బు కోసం చోరీలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల 7న ఉదయం 6గంటలకు వనస్థలిపురం వచ్చారు. వీరాంజనేయ కాలనీ సమీపంలో స్కూటీపై వెళ్తున్న గోవర్ధన్ అనే వ్యక్తిని వెంబడించి, అటకాయించి కళ్లలో కారం జల్లారు. అనంతరం ఆయన మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. రెండు రోజుల్లో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

దిల్‌సుఖ్‌నగర్‌లో రేపు ఉచిత వైద్య శిబిరం

మలక్‌పేట, ఫిబ్రవరి 9: దిల్‌సుఖ్‌నగర్‌లోని శేష్ట శ్రీ కమలా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆనంద్‌బాబు తెలిపారు. శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని దవాఖానలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దవాఖాన కొత్త యాజమాన్యం ఏడాది కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం నాలుగుగంటల వరకు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ, డెంటల్, కాస్మోటాలజీ, రీహాబిటేషన్ విభాగాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నామని, బీఎండీ, దంత స్కీలింగ్, ఎక్స్‌రే, కాస్మోటాలజీ, హైడ్రో ఫేషియల్ సెషన్లలో ఉచిత పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. 040-277661188/8908901188 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

'వాసవి' సేవలు అభినందనీయం

చర్లపల్లి, ఫిబ్రవరి 9: పేద ప్రజల సంక్షేమానికి వాసవీ మిత్ర మండలి చేస్తున్న కృషి అభినందనీయమని కేంద్ర ప్రభుత్వ సెన్సార్ బోర్డు సభ్యుడు, ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి ఉపేందర్‌గుప్తా పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ ఈసీఐఎల్ చౌరస్తాలో మేడ్చల్ జిల్లా వాసవీ మిత్ర మండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించిన అనంతరం పేద వృద్ధులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వాసవీ మిత్ర మండలి అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజుగుప్తా, శ్రీనివాస్‌గుప్తా, కృష్ణ, తిరుమలేశ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

మారుతీ మిత్ర మండలి ఆధ్వర్యంలో..

కుషాయిగూడ మారుతీ మిత్ర మండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కుషాయిగూడ పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయం వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమాన్ని మారుతీ మిత్ర మండలి అధ్యక్ష, కార్యదర్శులు అశోక్‌చారి, హనుమంత్ ప్రారంభించారు. కార్యక్రమంలో సభ్యులు వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్‌చారి, బాబ